www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -154 గురువారం 4 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545



## ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

ఉగ్రవాదంపై భారత్ పోరాటాన్ని
జర్మనీ అర్థం చేసుకుంది: జైశంకర్
ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం
మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ



2లో.

# పారిశ్రామిక హబ్ గా పాలమూరు

## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు

మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం

- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు



మహబూబ్ నగర్,/ **సెప్టెంబర్3ప్రజావినికిడి** :ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**



# ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..

హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని
- కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీస్తున్నారని వ్యాఖ్య
- సంతోష్ రావు వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు
- హరీశ్ బబుల్ షూటర్ అని ఎద్దేవా

హైదరాబాద్, **/ప్రజావినికిడి** బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి



## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

### కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ,/ **సెప్టెంబర్3ప్రజావినికిడి** : యుద్దాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. **మిగతా 2లో...**

## సొంతింటితోనే ఆత్మగౌరవం

- ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం **సెప్టెంబర్3ప్రజావినికిడి** : హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి **మిగతాది 2లో...**



## కేసీఆర్ పై కుట్ర



2లో.

రేవంత్ రెడ్డి మాత్రమే కాదు...
మరో ఇద్దరి హస్తం ఉంది: జగదీశ్ రెడ్డి
కేసీఆర్‌పై రేవంత్, చంద్రబాబు, మోదీల కుట్ర ఉందన్న జగదీశ్ రెడ్డి
కేసీఆర్ ను మానసికంగా దెబ్బతీయాలనుకుంటున్నారని మండిపాటు

# ఇకపై రెండే జీఎస్టీ శ్లాబులు..

## 5, 18 శాతం చొప్పున రెండే పన్ను రేట్లు

కీలక నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ కౌన్సిల్.. కొన్ని వస్తువులు చౌక, కొన్ని ప్రియం!
షాంపూ, టూత్‌పేస్ట్ వంటి పర్సనల్ కేర్ వస్తువులపై పన్ను తగ్గింపు
పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలపై భారీగా పన్ను పెంపు
నమ్‌కీన్‌లు, భుజియా వంటి స్నాక్స్ ధరలు తగ్గనున్నాయి

2లో.



## కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి

కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్
సీబీఐ బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ చెబుతున్నారన్న కేటీఆర్
రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శ



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎమ్మెల్సీకి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..

## హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

(మొదటి పేజీ తరువాయి)
బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ-ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు- చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు- ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మిడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి

## కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్

హైదరాబాద్, **సెప్టెంబర్3ప్రజావినికిడి** :
కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు.ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు.తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు.

# కేసీఆర్ పై కుట్ర

## రేవంత్ రెడ్డి మాత్రమే కాదు...

## మరో ఇద్దరి హస్తం ఉంది: జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,/ **సెప్టెంబర్3ప్రజావినికిడి** :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై ప్రస్తుతం జరుగుతున్న కుట్రల వెనుక రేవంత్ రెడ్డి ఒక్కరే లేరని, ఆయనకు మోదీ, చంద్రబాబు మద్దతు ఉందని విమర్శించారు. కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీయడానికి వీరు ముగ్గురూ కుట్ర పన్నుతున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను మానసికంగా బలహీనపరిచి, రాజకీయంగా ప్రయోజనం పొందాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఒకవేళ కేసీఆర్ మళ్లీ గెలిస్తే దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదుగుతారనే భయం వారిలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నేతల కంటే ఎక్కువగా రేవంత్ రెడ్డే కేసీఆర్ పేరును స్మరిస్తుంటారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ పేర్లు తలుచుకుంటే కానీ ఆయనకు రాత్రి నిద్ర పట్టదని అన్నారు. చివరకు బడి పిల్లల ముందు కూడా కేసీఆర్ గురించి చిల్లర వ్యాఖ్యలు చేయడం సీఎం స్థాయికి తగదని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని జగదీశ్ రెడ్డి విమర్శించారు. కనీసం రైతులకు అవసరమైన యూరియాను కూడా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇదని దుయ్యబట్టారు. కేసులు, కమీషన్లంటూ రేవంత్ రెడ్డి అనవసర డ్రామాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు.

# పారిశ్రామిక హబ్ గా పాలమూరు

(మొదటి పేజీ తరువాయి)
అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు.కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ- అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు- చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు.జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

# ఇకపై రెండే జీఎస్టీ శ్లాబులు..

న్యూఢిల్లీ / **సెప్టెంబర్3ప్రజావినికిడి** :
సామాన్యులకు ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్నుల శ్లాబులను హేతుబద్ధీకరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో ఇకపై కేవలం రెండే శ్లాబులు అమలు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం, 12 శాతం, 28 శాతం శ్లాబులను రద్దు చేసి, కేవలం 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించనున్నారు.ఈ మార్పుల వల్ల ప్రజలు నిత్యం వినియోగించే అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ముఖ్యంగా హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, డెంటల్ ఫ్లాస్ వంటి పర్సనల్ కేర్ ఉత్పత్తులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అదేవిధంగా, నమ్‌కీన్‌లు, భుజియా, మిక్చర్లు, ఇతర రెడీ-టు-ఈట్ ప్యాకేజ్డ్ స్నాక్స్‌పై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఇవి మరింత అందుబాటు ధరల్లోకి రానున్నాయి.మరోవైపు, కొన్ని వస్తువులపై ప్రభుత్వం పన్ను భారాన్ని భారీగా పెంచింది. సిగార్లు, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై పన్నును 28 శాతం నుంచి ఏకంగా 40 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే, చక్కెర లేదా ఇతర స్వీటెనర్లు కలిపిన అన్ని రకాల పానీయాలు, ఏరియేటెడ్ వాటర్స్‌పై కూడా పన్నును 28 శాతం నుంచి 40 శాతానికి పెంచారు. సేవలపై చేసిన మార్పులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని కౌన్సిల్ స్పష్టం చేసింది.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

(మొదటి పేజీ తరువాయి)
దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు.
రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు.

# సొంతింటితోనే పేదల ఆత్మగౌరవం

(మొదటి పేజీ తరువాయి)గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి,



బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు.

## తెలంగాణ సెంటిమెంట్ తో రాష్ట్రాన్ని
# అప్పుల కుప్పగా మార్చింది గత ప్రభుత్వం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫైర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ మీద రెండుసార్లు అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు .కాలేశ్వరం కులేశ్వరంగా మారిందని, అన్నారం, మేడిగడ్డ ఆగమయ్యాయని,గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును దోచుకొని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. కాళేశ్వరం పై అవినీతి జరిగిందని అంబ పలుకు జగదంబ పలుకు అన్న చందంగా సొంత బిడ్డనే చెప్తుంటే కొందరు బిఆర్ఎస్ నాయకులు మేము సత్యహరిచంద్రులం అన్నట్టు నటించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి పారదర్శకంగా నిబద్ధత కలిగిన పిసి గోస్ కమిటీని ఏర్పాటు చేసి 17 నెలలకు పైగా సమయం తీసుకొని ముందుకు వెళుతుంటే షాద్ నగర్ నియోజకవర్గంలో కొందరు పనికిమాలిన సన్నాసులు,వెదవలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.షాద్ నగర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించిన శాసనసభ్యుల ఆస్తుల వివరాలను తీస్తే గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఆస్తుల వివరాలను చూడండని, నియోజకవర్గంలో సైతం ఎంత అవినీతి జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. దోచుకోవడం,దాచుకోవడం మీ రాజకీయ చరిత్ర నియోజకవర్గ ప్రజలందరికీ తెలసని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు బి ఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, సీనియర్ నాయకులు రఘు,కృష్ణారెడ్డి,చెంది తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్,సింగారం దర్శన్,జితేందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## మే-థర్నర్ సిండ్రోమ్‌తో ఎడమ కాలి రక్తగడ్డ సమస్యను
# విజయవంతంగా చికిత్స చేసిన ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్‌లో వైద్యులు ఒక అరుదైన కేసు విజయవంతంగా చికిత్స చేసినట్లు ఆసుపత్రి యం.డి బాలరాజు నాయుడు తెలిపారు.చంపాపేట ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 58 ఏళ్ల గోపమ్మ ఎడమ కాలి తీవ్రమైన వాపుతో ఆసుపత్రికి వచ్చారు. డాప్లర్ స్కాన్,సీటీ వెనోగ్రామ్ పరీక్షలతో మే-థర్నర్ సింద్రోమ్ కారణంగా ఏర్పడిన డీప్ వెయిన్ థ్రాంబోసిస్ అని తేలింది.ఈ వ్యాధి ప్రాణానికి ముప్పు కలిగించే పల్మనరీ ఎంబోలిజంకి,అలాగే దీర్ఘకాలిక సమస్యలైన పోస్ట్-థ్రాంబోటిక్ సింద్రోమ్కి దారితీయవచ్చు అన్నారు.అందువల్ల నిపుణుల బృందం అత్యవసరంగా ఎండోవాస్క్యులర్ చికిత్స చేపట్టినట్లు వెళ్ళడించించారు. ఇందులో కాళ్లలోని రక్తగడ్డను తొలగించడం (థ్రాంబెక్టమీ), ప్రత్యేకంగా అల్టేప్లేస్ ఔషధం ద్వారా రక్తగడ్డ కరిగించడం,ఇలియాక్ వెయిన్ వద్ద స్టెంట్ అమర్చడం చేశారు. చికిత్స సాఫీగా పూర్తయి,రక్తప్రవాహం వెంటనే మెరుగుపడింది.రోగి వాపు తగ్గి ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు.ఈ విజయం ద్వారా ఆధునిక పరికరాలు, వైద్యుల నైపుణ్యం, బృంద%శీ% పని, అంకితభావం ఎంత ముఖ్యమో మరల రుజువైందని తెలిపారు.

# బాలాపూర్ గణేషుడినిదర్శించుకున్న సీపీ సీవీ ఆనంద్..సీపీ సుదీర్ బాబు..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బుధవారం రోజు బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్,హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రాచకొండ సీపీ సుదీర్ బాబు,హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తదితరులు.నిమజ్జనం జరిగే రూట్ ను బస్సు ద్వారా పరిశీలించారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్థానిక అధికారులకు సూచనలు చేశారు.అధికారులను మర్యాదపూర్వకంగా సత్కరించిన మండపం నిర్వాహకులు..

## పలు కాలనీలలో గణనాథులను దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను
# ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ లో 8 వార్డు ఆనంద్ నగర్ కాలనీ పార్కు లో గణనాథుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని,ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అదేవిధంగా షాదనగర్ వెంకటేష్ పాత వెంకటేశ్వర టాకీస్ లో ఎస్ ఏ సి ఈవెంట్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన సువర్ణగిరి దేవాలయం ఆకారంలో గణనాథుడు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు షాద్నగర్ మున్సిపాలిటీ 28వ వార్డులో గాంధీనగర్ కాలనీ పార్కులో చైతన్య గణేష్ మండల్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణానదుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కాలేజీ రోడ్డు భగత్ యూత్ గణేష్ మండల్ వారి ఆధ్వర్యంలో పటిష్టించిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాలేజీ రోడ్ భవానీ యూత్,గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో

మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,మాజీ మండాల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకటేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యుడు వేణు గోపాల్, మురళీమోహన్(అప్పి) మంగ మధు,కాలనీ అధ్యక్షుడు లింగం యాదవ్,విఠల్ గౌడ్ వెంకటేష్ గౌడ్,విష్ణు వార్దన్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,నారాయణ్, సీతారాములు, శివరాజు,శ్రీనివాస్ యాదవ్,కృష్ణ, వెంకటేష్,శ్రీకాంత్, రమేష్,మల్లయ్య, మహేష్, కిట్టు,రాఘవేందర్ గౌడ్, రాహుల్,సాయి ప్రకాష్ రెడ్డి,గజావాడ యశ్వంత్ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి రమేష్,ప్రదీప్,అభిలాష్ సంగమేశ్ కోటిలింగం గౌడ్,భగత్ యూత్ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్ బొజ్జం ముత్యాల్ యాదవ్,ప్రవీణ్ గౌడ్,సాయి వంశీ ప్రదీప్ ముదిరాజ్,అజయ్ భవాని యూత్ సభ్యులు శ్రీశైలం గౌడ్(లడ్డు),అనూప్ మరొటియా,రాజు గౌడ్,ప్రకాష్ గౌడ్,చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమం



**ప్రజావినికిడి,(వనస్థలిపురం):**గణేష్ నవరాత్రి ఉత్సవాలు 2025 సందర్భంగా ఈరోజు 03/09./2025 వ తేదీన శ్రీ సాయిరాం కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమం కార్యక్రమం.దైవ కార్యక్రమాలకు సమావేశాలకు కేవలం దాతల ద్వారా శాశ్వత మండపం నిర్మించుకున్న ఏకైక కాలనీ సాయిరాం కాలనీ.టెక్నాలజీలో కూడా ఈ కాలనీ అద్భుతమైన పరిజ్ఞానంతో పాటు ఇంట్రాక్టివ్ టచ్ ప్యానెల్ సదుపాయం కలిగిన ఏకైక కాలనీ మా సాయిరాం కాలనీ ఒక్కమాటలో చెప్పాలంటే అద్భుతమైన కాలనీ మా సాయిరాం కాలనీ అని అన్నారు.

# అణా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ లో
## ఆరు కిలోల కణతి తొలగించిన ఆర్ వి ఎం వైద్య నిపుణులు..

**నిరుపేద రోగి ప్రమీలకు ఆర్ వి ఎం ఆస్పత్రిలోఆరోగ్యశ్రీ లో రూ.10 లక్షల ఆపరేషన్ ఉచితం..**

**కణతి ని తొలగించుటకు 10 గంటలు శ్రమించిన వైద్య బృందం..**

**ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు. బంధువులు..**







**ప్రజావినికిడి,(ములుగు):** పొట్టలో పెరుగుతున్న కనతి గడ్డ తో భాధపడుతున్న ఓ మహిళకు అరుదైనా శస్త్రా చికిత్స చేసి పొట్టలో ఉన్న ఆరు కిలోల కనతిని ఆర్ వి ఎం ఆస్పత్రి వైద్యులు తొలగించారు. వివరాల్లోకి వెళితే పొప్ప రాజు ప్రమీల(37),భర్త పొప్ప రాజు రంగా కేశవనగర్ కాలనీ,

మండలం, మిర్యాలగూడ,జిల్లా నల్గొండకు చెందిన పొప్పరాజు ప్రమీల గత కొంత కాలంగా పొట్ట లావుతో భాధపడుతుంది.పొట్ట తగ్గడం కోసం ప్రమీల ఉపవాసలు ఉండేది. చురుకుగానే ఉంటూ అన్ని పనులు చేసేది. కాగా చికిత్స కొరకు మహా నగరంలో ఓ పేరు గాంచిన హాస్పిటల్ కు వెళ్లగా పైసలతో కూడుకుని ప్రాణాపాయ స్థితిలో ఉందని ఆ హాస్పిటల్ డాక్టర్ లు వెల్లడించారు.దీంతో ఆనోటా ఈ నోటా ఆర్ వి ఎం ఆస్పత్రిలో వైద్య సేవలు తెలుసుకుని వెంటనే రాజీవ్ రహదారి ప్రక్కన గల ములుగు మండలం లక్ష్మక్కపల్లి వంటిమామిడిలో గల 1350 పడకల ఆర్.వి.యం హాస్పిటల్లో 13-8-2025 శనివారం రోజు ఆర్.వి.యం హాస్పిటల్లో చేరింది. పరీక్షించిన వైద్యులు ప్రమీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి కడుపులో ఉన్న ఆరు కిలోల కనతి గడ్డ 16/08/2025 నాడు శస్త్ర చికిత్స చేసి తొలగించారు.ప్రస్తుతం ప్రమీల ఆరోగ్యాంగా ఉందని వైద్యులు తెలిపారు.అరుదైనా శస్త్రా చికిత్స చేసి ప్రమీల ఆరోగ్యాన్ని కాపాడిన డాక్టర్లను ప్రమీల కుటుంబ సభ్యులు.బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ పొగడ్తలతో ముంచేత్తరు.ఆపరేషన్ చేసిన ఆపారమైన, అనుభవజ్నులైన టువంటి నిష్ణతులు సర్జికల్ అంకలాజీ డాక్టర్ క్రాంతి రెడ్డి, అసిస్టెంట్ డాక్టర్ ప్రసన్న,మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వంశీ కృష్ణ, స్త్రీ వైద్య నిపుణులు తేజస్వి, ఆర్.వి.ఎం ఆస్పత్రి డైరెక్టర్ గోపి కృష్ణ, సీఈఓ దేవరకొండ శ్రీనివాస్ రావు, మెడికల్ సువరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ సామాజిక వేత్త మంచి నీళ్ల లక్ష్మణ్ ఉన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్ లో,5 వ తరగతి ప్రవేశ ప్రకటన

**మహబూబాబాద్ ప్రజావినికిడి,:**తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏటూరునాగారంలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దేహాదారుడ్య నైపుణ్య పరీక్షను సెప్టెంబర్ 8 , 9వ,తేదీలో,నిర్వహించబడునని, ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, కులము, ఆదాయము సర్టిఫికేట్, నాలుగు కలర్ ఫోటోలను వెంట తీసుకొని ,టి జి టి డబ్లు ఆర్ స్పోర్ట్స్ బాయ్స్ స్కూల్ ఏటూరునాగారం నందు ఉదయం 8:00 గంటలకు హాజరుకావాలని ములుగు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ టి. హరిసింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత: 4వ తరగతి పాస్ అయి ఉండాలి, ఐదో తరగతి చదువుతున్న వారు కూడా అర్హులు. పాత వరంగల్ జిల్లా విద్యార్థులందరూ అర్హులే.సీట్లు రోస్టర్ విధానము: ఎస్టీ, 58, ఎస్ సి-05, బీసి-05, ఓసి-05, మైనార్టీ-5, గురుకుల ఉద్యోగులకు-01, స్పోర్ట్స్ కోట -01 మొత్తం 80మరిన్ని వివరాలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9441619409, 9449448157, 8096484759, 9866850347

## గణనాథుని దర్శించుకుని,అన్న ప్రసాద..వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న

### చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(చైతన్యపురి):** వినాయకచవితి నవరాత్రుల్లో భాగంగా బుధవారం రోజు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,వికాస్ నగర్,పి అండ్ టి కాలనీ,ద్వారకాపురం, చైతన్యపురి,ప్రభాత్ నగర్,మారుతీ నగర్, చైతన్యపురి, న్యూ మారుతీ నగర్, సత్యనారాయణపురం కాలనీలలో వెలసిన గణనాథులను దర్శించుకోవడంతో పాటు పలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ,పులి కిరణ్,నరేష్,నవీన్,అఖిల్,చింటు,శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విఘ్నాలు తొలగాలి.. విజయాలు అందాలి..

## విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలంతా చల్లగా ఉండాలి.. -ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### శివభారత్ యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**విగ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలు తొలగిపోయి ఏ పని ప్రారంభించినా విజయాలు పొందెలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని శివభారత్ యూత్ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీ,ఎల్ ఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,బండారు రమేష్,బెజుగాం రమేష్,వెంకట్ రెడ్డి, దండు రాము,జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్,టాప్పన్ వెంకటేష్,మహేష్,పల్లె శ్రీనివాస్ రెడ్డి,హరిబాబు, రఘుమా రెడ్డి,చిన్న,నంద కిషోర్,అడ్వకేట్ నరేందర్,బద్రప్పతదితరులు పాల్గొన్నారు.

## దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ వినాయక ఉత్సవ కమిటీ

# ఆధ్వర్యంలో పాల్గొన్న శ్యామల యాదగిరి..





**ప్రజావినికిడి,(నాగోల్):**దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న జై పూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి విష్ణు చారి శ్యామల యాదగిరి కి వినాయక మండపంలో శాలువాతో సన్మానించి అవినాయకుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని వారు అన్నారు. శ్యామల యాదగిరి ఈ సందర్భంగా మాట్లాడుతూ,మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని భవిష్యత్తులో మీరు కాలనీ అభివృద్ధికై పాటుపడి మంచి పేరు సంపాదించాలని కాలనీ అధ్యక్షులను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్ లోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్

# చింతల అరుణ సురేందర్ యాదవ్



**ప్రజావినికిడి (నాగోల్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రతిష్టించిన మహా గణనాథుని విగ్రహాలను నాగోల్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ సందర్శించారు. సాయి నారాయణ కాలనీఇంద్రప్రస్థ కాలనీహనుమాన్ నగర్మనసురాబాద్ 58వ కాలనీజైపూర్ కాలనీ నాగోల్ విలేజ్ఈ ప్రాంతాల్లో నెలకొల్పిన గణనాథ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ భక్తులతో కలిసి పూజలు చేసి గణనాథుని దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం కాలనీల్లో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు కాలనీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రముఖులు పాల్గొని కార్పొరేటర్ ని ఆహ్వానించారు.



# ఏఐ క్యాపిటల్‌గా తెలంగాణ

### ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ సెప్టెంబర్3ప్రజావినికిడి :**
తెలంగాణను 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్‌మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్‌కు చెందిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందన్నారు. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందని అభిప్రాయపడ్డారు. "కొత్తగా ప్రారంభమైన జీసీసీ ద్వారా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుంది. జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తయారీ, విద్య, ఎఫ్ఎంసీజీ, రిటైల్ తదితర రంగాలకు సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఆపరేషన్ సేవలను అందిస్తుంది' అని మంత్రి వివరించారు. జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలమని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గతేడాది 70 జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ ఏడాది 100 జీసీసీలను కొత్తగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. "ఏఐ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని అభివృద్ధి చేయనున్నాం. ప్రపంచానికి ఏఐ నిపుణులను అందించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాగర్ సీఈఓ ఆండ్రూ రోస్కో, చీఫ్ డిజిటల్ ఆఫీసర్ గోపీనాథ్ పోలవరపు, చీఫ్ కస్టమర్ ఆఫీసర్ ట్రారు మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఊరేగింపులో పాల్గొననున్న అమీత్ షా



**హైదరాబాద్ సెప్టెంబర్3ప్రజావినికిడి :** భాగ్యనగరంలో అత్యంత వైభవంగా చారిత్రాత్మక వినాయక నిమజ్జనం ఊరేగింపులో పాల్గొనేందుకు కేంద్ర హోం మంత్రి అమీత్ షా రానున్నారు. ఈ నెల 6న హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం జరగనున్నది. ఈ నిమజ్జన ఊరేగింపులో పాల్గొనాల్సిందిగా రాష్ట్రానికి చెందిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కోరడంతో కేంద్ర మంత్రి అమీత్ షా సుముఖత వ్యక్తం చేశారు. ఆ రోజున మధ్యాహ్నం 1.10 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం మొజంజాహి మార్కెట్ వద్ద ఊరేగింపులో పాల్గొనే భక్తులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 5.30 గంటలకు తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## పోలీసు అధికారిగా నటిస్తూ


# 60 ఏళ్ల వృద్ధ మహిళకు బురిడీ



**హైదరాబాద్ సెప్టెంబర్3ప్రజావినికిడి :**
డిజిటల్ అరెస్ట్ మోసానికి పాల్పడిన కేసులో ప్రతాప్ కేసరి ప్రధాన్ (32) అనే నిందితుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడిపై దేశవ్యాప్తంగా 7 కేసులలో నిందితుడికి ప్రమేయం ఉండగా, వాటిలో 2 తెలంగాణ రాష్ట్రంలోని కేసు లు ఉన్నాయి. నిందితుడు బెంగళూరులోని ఒక ప్రైవేట్ బ్యాంకులో ఖాతా విభాగంలో కస్టమర్ రిలేషన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నా డు. బ్యాంకు ఖాతా వివరాలను వాట్సాప్ ద్వారా మోసగాళ్లకు పంచుకుని, అక్రమంగా డబ్బు సంపాదించాడు. హైదరాబాద్‌కు చెందిన 60 ఏళ్ల వృద్ధ మహిళ తాను డిజిటల్ అరెస్ట్ మోసానికి గురయ్యానని ఫిర్యాదు చేసింది. జులై 4న ఉదయం 10 గంటల ప్రాంతంలో ముంబైలోని అంధేరి -తూర్పుకు చెందిన పోలీసు అధికారిగా నటిస్తూ ప్రదీప్ సావంత్ అనే వ్యక్తి తనకు ఫోన్ చేసి, తన ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలు,మనీలాండ రింగ్‌కు సంబ ంధించి తనపై కేసు నమోదు చేయబడిందని తెలిపాడని బాధిత మహిళ పేర్కొంది. ఆమె సహకరించకపోతే 3-11 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 15 లక్షల జరిమానా విధించబడుతుందని బెదిరించారు. మోసగాళ్ళు ఆమెను పోలీసులు, ఆర్‌బిఐ అధికారులుగా నటిస్తున్న వ్యక్తులతో ఆరు గంటల పాటు కాన్ఫరెన్స్/వీడియో కాల్‌లో సంప్రదించి, ఆరోపించిన మోసగాళ్లను గుర్తించడానికి రూ. 10 లక్షలు ఏర్పాటు చేయాలని సూచిం చారు. భయం, ఒత్తిడితో, ఆమె తన ఫిక్స్‌డ్ డిపాజిట్ నుండి నిధులను ఉపసంహరించుకుని, వారు అందించిన ఖాతాకు రూ. 10,02,047.20/-బదిలీ చేసింది. బాధిత మహికు సిబిఐ, ఆర్‌బిఐ, ఇడి నుండి వచ్చినట్లుగా చెబుతున్న లేఖలు సహా నకిలీ పత్రాలను, నకిలీ పోలీసు ఐడి కార్డును కూడా పంపారు. క్లియరెన్స్ సర్టిఫికేట్ తో పాటు 24 గంటల్లోపు తన డబ్బును తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారని బాధిత మహిళ వెల్లడించింది. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# నందిగామలో కరెన్సీ గణపతి..

### రూ.3.10 కోట్ల నోట్లతో అలంకరణ



నందిగామ **సెప్టెంబర్3ప్రజావినికిడి :** ఆంధ్రప్రదేశ్ లోని నందిగామలో వినాయకుడిని నిర్వాహకులు కరెన్సీ నోట్లతో అలంకరించారు. స్థానిక వాసవి మార్కెట్ గణపతి మండపంలో ఏర్పాటు చేసిన గణేషుడి విగ్రహాన్ని రూ.3.10 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. విగ్రహంతో పాటు మండపానికి కరెన్సీ నోట్లను వేలాడదీశారు. కమిటీ 43వ వార్షిక ఉత్సవాల సందర్భంగా ఈ అలంకరణ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దీంతో కరెన్సీ నోట్ల అలంకరణలో ఉన్న వినాయకుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారని తెలిపారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 245 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 45 లక్షల విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారుకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు వారంలా కళ్యాణలక్ష్మీ పథకం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీలు, గ్యారెంటీ లు పూర్తిగా అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రని అభివృద్ధి చేసేందుకు రేవంత్ సర్కార్ దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. నర్సంపేట నియోజకవర్గని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని హామీయిచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,పీఎసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవలు



**నర్సంపేట/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** నర్సంపేట ఆర్యవైశ్య సంఘంలో వాసవి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 52 జంటలు దంపతులుగా పాల్గొనగా వేద పండితులు అయినవోలు కృష్ణమూర్తి బృందం వచ్చే ఏకాదశ మహాన్యాస రుద్రాభిషేకము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరామ్ కిరణ్ మల్యాల ప్రవీణ్, పాత శ్యామ్, శింగిరికొండ మాధవ శంకర్ పబ్బా రమేష్ , వేముల రాజుదొడ్డ రవీందర్, రాయపూడి హరికృష్ణ మంచినీళ్ల నాగరాజు చకిలం శ్రీకాంత్, మదనపల్లి ఉపేందర్, గండం నరేందర్ వాసవి మహిళా విభాగ్ అధ్యక్షురాలు శింగిరికొండ రజిని, ఇమ్మడి పద్మ, చందా స్రవంతిమరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించండి

### - తెలుగుదేశం పార్టీ నియోజవర్గం తెలుగు యువత గుమ్మారి హరి



**తల్లాడ/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** వినాయక స్వామివారి నిమజ్జనం కార్యక్రమంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత తల్లాడ మండల అధ్యక్షుడు రామ్ నర్సిరెడ్డి ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక నిమజ్జనం వేళ నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని,టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని,కరెంటును ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన తెలియజేశారు.


## సిఎం పర్యటన కోసం అధికారులు...

### యూరియా కోసం రైతులు..



**సత్తుపల్లి/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కోసం సిఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన నేపథ్యం లో ఓ వైపు అధికారులు,మంత్రులు, ఎంఎల్ఏ లు,నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికేందుకు ఎదురుచున్నారు మరో వైపు జిల్లాలో సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. వందలాది మంది రైతులు సొసైటీల వద్దకు చేరుకొని తమకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాల నెలకొన్న పరిస్థితులను పై రెండు ఫోటోలలో గమనించవచ్చు. యూరియా వచ్చిందని ఇకనైనా మాకు యూరియా కొరత తీరుతుందని రైతులు ఆశాభావంతో ఎదురుచూడటం పలు సొసైటీల వద్ద కనిపించింది.

## అమృత రావు కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి



**హనుమకొండ సెప్టెంబర్3ప్రజావినికిడి :** ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారపు అమృత రావు తండ్రి గంగారపు ఆదాం బుధవారం మరణించారు. వారి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేయి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలి

### - జడల అంజయ్య



**కల్లూరు/సెప్టెంబర్3ప్రజావినికిడి :** రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులైన ప్రతి ఒక్కరితో పాటుగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న ప్రమాద బీమాను 10 లక్షల వరకు ప్రభుత్వం పెంచాలని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని మధిర రోడ్డులో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ నందు కల్లూరు మండల అధ్యక్షుడు పథకమూడి నరసింహచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల తొమ్మిదవ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో ప్రమాదకరమైన విద్యుత్ రంగాన్ని ఆసరా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఆ క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురైతే కనీసం పక్కనున్న వారు కూడా సహాయం చేయలేని స్థితిలో ఘోరంగా తమ ప్రాణాలను కోల్పోయి తమ కుటుంబాలను కష్టాలపాలు చేసుకుంటున్నారని, అటువంటి కుటుంబాలు ఆదుకోవటానికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలతో ప్రమాద బీమా తో పాటుగా, తద్వారా వితంతువులుగా మారిన మహిళలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి పిల్లలకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ రంగంలో, సమయపాలన లేకుండా 24 గంటలు పని చేసే కార్మికులు ప్రైవేటు ఎలక్ట్రీషన్లని కితాభించారు. చాలు చాలు నాదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ సరైన సమయానికి తిండి లేక పనులు చేస్తూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి దీర్ఘకాలిక వ్యాధులు చోకడంతో తమ పిల్లల్ని చదివించలేక కుటుంబాన్ని పోషించలేక అవస్థలు పడుతున్న 50 సంవత్సరాలు దాటిన ప్రైవేటు ఎలక్ట్రీషన్ లందరికీ 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రీషన్కు బ్యాంకు లింకేజీలతో సంబంధం లేకుండా కార్మిక శాఖ ద్వారా సగం సబ్సిడీతో లక్ష రూపాయలు రుణ సౌకర్యం అందించాలని కోరారు. ఎలక్ట్రీషన్ లందరూ ఐకమత్యంగా పనిచేసుకొని ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యుత్ ఏఈ పి. వెంకట్ మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ వైరింగ్ లో లోడు సమానంగా మూడు పేసులకు అందేలా వైరింగ్ చేస్తూ విద్యుత్ వృధాను అరికట్టాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్ లందరూ విద్యుత్తు లైన్ల వలన కానీ ట్రాన్స్ఫార్మర్ల వలన కానీ ఏదైనా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నప్పుడు విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ సమాచారం డైరెక్ట్ సిబ్బందికి గాని తనకు గాని ఇవ్వాలని వారి సెల్ నెంబర్ ను, విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ నెంబర్ను కూడా వారు అందరికీ తెలియజేశారు. 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మండల ఎలక్ట్రీషన్ అందరికీ తెలియజేశారు. అనంతరం సభ నిర్వాహకులు అతిధులందరినీ శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ధర్నా బాలరాజు, ఉపాధ్యక్షులు వీరబాబు,ప్రధాన కార్యదర్శి ఎస్ కే హాసిన్ షరీఫ్, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు జూపూడి జయరాజు, మీర్జా కమల్సా బేగ్, వలసల సురేష్, ఎస్.కె మోషన్ పాషా, ధర్నాసి కరుణాకర రావు, నయీమ్ భాష, భాష రాము, హరి, సంపసాల శ్రీనివాసరావు, ఎలక్ట్రీషన్లు పాల్గొన్నారు.

# పేదల కలలకు గృహాల శుభారంభం

### -బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం - పల్లె వీధుల్లో పండుగ వాతావరణం

### - గృహలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం పేదల ఆనందమే నిజమైన గెలుపు - పొంగులేటి



**చుండ్రుగొండ/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** బెండలపాడు గిరిజన గ్రామం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి.

బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

**పేదల ఆనందమే నిజమైన గెలుపు**

**- పొంగులేటి**

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం అని తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం అని స్పష్టం చేశారు.నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది అని వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నిల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### టీ ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తుళ్లూకుమార్





**వర్ధన్నపేట/ సెప్టెంబర్3ప్రజావినికిడి :** స్థానిక ఎన్నిల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని
టీ ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తుళ్లూకుమార్ అన్నారు. బుధవారం
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధనపేట మండలంలోని ఎంపిటిసి పరిధిలో గల గ్రామలు అయిన చెన్నారం ఉప్పరపల్లి మరియు నల్లబెల్లి గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో గాలికి వదిలేసి సీఎం రేవంత్ రెడ్డి తన కూర్చుని కాపాడు కోవడానికి నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడు, స్థానిక ఎన్నికల గడువు ముగిసిన కూడా ఎన్నికలు పెట్టకుండా గ్రామాల పాలన అస్తవ్యస్తమే విధంగా చేస్తున్నాడు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీ,మండలలు,జిల్లా పరిషత్, మరియు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుమార స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల.కుమారస్వామి,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాలరావు,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ.సంపత్ రెడ్డి,దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, గ్రామాల ఇన్చార్జిలు దుగ్యాల మాధవరావు,పెంచల కుమారస్వామి, బొచ్చు యాదగిరి, ఎండి రహీం,కొండేటి శ్రీనివాస్,కన్నర్ల మహేష్,తిరుపతి.సురేష్,సర్పంచ్ లు మునుగోటి భాస్కరరావు,ఆరేల్లి.స్రవంతి అంజన్నరావు, ముత్యాల దేవేంద్ర సంపత్,ఎంపీటీసీలు జ్యోతి మాధవరావు, చిరుపెల్లి రజిత శంకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు మంద నరసయ్య,పఠాన్, దాడి రాజు,తాటికల సురేష్,రైతు వేమన చారి,అన్నమా నేని,రంగారావు,గోక రవి,మార్కెట్, డైరెక్టర్లు,ఆత్మ,పిఎసిఎస్ డైరెక్టర్లు,పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

## స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు

## ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన

## 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు



అమరావతి, **సెప్టెంబర్3ప్రజావినికిడి** : స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటు-ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది.

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

## పుకార్లను నమ్మకండి..

## మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్



న్యూయార్క్, **సెప్టెంబర్3ప్రజావినికిడి** : :ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

# కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

## మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద **సెప్టెంబర్3ప్రజావినికిడి** : కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు- వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

------------

# 200 కోట్ల యూరియా స్కామ్

## చంద్రబాబు ప్రభుత్వంపై కాకాణి ఫైర్




నెల్లూరు **సెప్టెంబర్3ప్రజావినికిడి** :

యూరియా పేరుతో భారీ స్కామ్ జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన. చంద్రబాబు మాటలు ప్రకటనలకే పరిమితం .. యూరియా కొరత ఉండదని రైతులు ఆందోళనలు చేస్తున్నా.. చర్యలు శున్యం అన్నారు.. క్షేత్రస్థాయిలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు ఎదుర్కొంటు-న్న సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి క్యాజువల్ గా అనిపిస్తుందని మండిపడ్డారు.. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడితే తప్పేంటని అవమానకరంగా అచ్చెన్నాయుడు మాట్లాడటం దారుణం అన్నారు.. రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రైవేట్ డీలర్లకు యూరియా ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు.. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించకపోవడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు.. యూరియా పేరుతో భారీ స్కాం జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని ఆరోపించారు.. 270కి రావాల్సిన బస్తా యూరియా.. 400 నుంచి 600 ధర పలుకుతుంది.. రైతులకు యూరియా అందించడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని ఫైర్ అయ్యారు.. ఈ పరిస్థితిపై చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలన్నారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

---

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## లక్షా పదివేల దిశగా పరుగులు



న్యూఢిల్లీ **సెప్టెంబర్3ప్రజావినికిడి** : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె-న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

-------------

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

## చంద్రబాబు ఉంటే కరువు లేదంటే..అదంటే అతివృష్టి

## సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు

## కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు



కాకినాడ **సెప్టెంబర్3ప్రజావినికిడి** :

ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ-సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# నెలాఖరుకు నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి **సెప్టెంబర్3ప్రజావినికిడి** :

రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరుకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంద శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టు-దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటు-వంటి అవినీతి, ఇబ్బందులు చోటు-చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయిూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడిందని మరియు దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి అంచనా వేశామన్నారు. ??ఖరీఫ్ సీజన్లో పండినటువంటి ప్రత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద ప్రత్తిని కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేయాలని ఇందుకోసం తగిన చర్యలను చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# బెంగళూరు బుల్స్‌కు వరుసగా రెండో ఓటమి




విశాఖలోని పోర్టు స్టేడియంలో ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్లో భాగంగా దబాంగ్ ఢిల్లీ, బెంగళూరు బుల్స్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 41-34 తేడాతో బెంగళూరు బుల్స్‌పై అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఢిల్లీ ఈ సీజన్లో తమ మొదటి విజయాన్ని సాధించగా.. బెంగళూరు బుల్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అశు మాలిక్ ఈ మ్యాచ్‌లో 15 పాయింట్లతో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభం నుంచే ఢిల్లీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మూడో నిమిషంలో 2-1 ఆధిక్యంలో ఉన్నప్పుడు.. ఢిల్లీ డిఫెన్స్ 'డూ ఆర్ డై' రైడ్‌లో బుల్స్ రైడర్ ఆకాష్ షిండేను ఔట్ చేసి తమ బలమైన వ్యూహాన్ని చూపించింది. ఐదో నిమిషంలో అశు మాలిక్ చేసిన సూపర్ రైడ్‌తో ఢిల్లీ స్కోర్ 6-1కి పెరిగి బెంగళూరు బుల్స్‌ను ఆలౌట్ చేసే దిశగా నెట్టింది. సూపర్ టాకిల్ సమయంలో కూడా అశు మాలిక్ పాయింట్లు సాధించాడు. అనంతరం ఢిల్లీ డిఫెన్స్ అద్భుతంగా పనిచేసి 10-3 ఆధిక్యం సాధించింది. ఢిల్లీ ఆలౌట్ తర్వాత కూడా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యాన్ని 12-3కి పెంచుకుంది. అయితే యోగేష్.. అశు మాలిక్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు బుల్స్ కొంత ఊరట పొందింది. కానీ ఢిల్లీ జట్టు ఆటగాడు నీరజ్ మళ్లీ ఆధిక్యాన్ని 8 పాయింట్ల తేడాతో నిలబెట్టాడు. హాఫ్‌టైమ్ సమయంలో 21-11 ఆధిక్యంలో నిలిచింది. రెండో సగంలో అశు మాలికత్ మరోసారి బుల్స్‌ను ఆలౌట్ చేసి ఢిల్లీకి 28-13 ఆధిక్యం తెచ్చి పెట్టాడు. చివరి ఐదు నిమిషాల్లో బుల్స్ పోరాటం కొనసాగించినప్పటికీ.. అప్పటికే ఆలస్యం కావడంతో పాయింట్ల తేడాను పూడ్చలేకపోయింది. దీంతో దబాంగ్ ఢిల్లీ 41-34 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఢిల్లీ జట్టులో నీరజ్ నర్వాల్(7), ఫజల్ అత్రాచలి, సౌరవ్ నందల్(చెరో 3 పాయింట్లు) కూడా బాగా ఆడారు. మరోవైపు బెంగళూరు బుల్స్‌లో ఆకాష్ షిండే(3) నిరాశపరిచాడు. అయితే ఆకాష్ మాలిక్(8), అలీరేజా మీర్జైన్(10) కొంత మెరుగైన ప్రదర్శన కనబరిచారు. విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్, మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్ మధ్య హెూరాహెూరీ పోరు జరిగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 39-36 తేడాతో విజయం సాధించింది. జైపూర్ జట్టు తరపున యువ రైడర్ నితిన్ కుమార్ ధంకర్ అద్భుతంగా రాణించి 13 పాయింట్లతో మ్యాచ్ స్టార్‌గా నిలిచాడు. అతనికి తోడుగా, తన పీకేఎల్ అరంగేట్రం చేసిన అలీ సమాది చౌబ్‌తారాష్ కూడా 8 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభంలోనే జైపూర్ ఆధిక్యం సాధించింది. నితిన్ కుమార్ రైడింగ్‌లో పాయింట్లు సాధించగా, నితిన్ రావల్, రోనక్ సింగ్, రెజా మిర్‌బఘేరి డిఫెన్స్‌లో రాణించారు. దీంతో మొదటి పది నిమిషాల్లోనే జైపూర్ 10-8 ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెజా మిర్‌బఘేరి చేసిన ఒక కీలకమైన టాకిల్‌తో జైపూర్, పట్నా పైరేట్స్‌ను ఆలౌట్ చేసి తమ ఆధిక్యాన్ని 21-16కి పెంచుకుంది. మరోవైపు, పట్నా పైరేట్స్ తరపున కెప్టెన్ మణిందర్ సింగ్ ఒంటరి పోరాటం చేసి 15 పాయింట్లతో మెరిశాడు. అతనికి సుధాకర్ మరుతుముత్తు (9 పాయింట్లు), అయాన్ లోచ్చబ్ మద్దతునిచ్చారు. రెండో అర్ధభాగంలో మణిందర్ సింగ్ తన సూపర్-10 పూర్తి చేసి పట్నాకు ఆశలు రేపాడు. అలీ సమాది చౌబతారాష్ తన వేగం, నైపుణ్యంతో జైపూర్ ఆధిక్యాన్ని ఆరు పాయింట్ల వరకు పెంచినప్పటికీ, మణిందర్ సింగ్ రెండు పాయింట్ల రైడ్‌తో ఆధిక్యాన్ని నాలుగు పాయింట్లకు తగ్గించి మ్యాచ్‌ను మరింత ఉత్కంఠగా మార్చాడు. చివరి వరకు పట్నా జట్టు పోరాడినప్పటికీ, నితిన్ కుమార్, అలీ సమాదిల నిలకడైన ప్రదర్శనతో జైపూర్ పింక్ పాంథర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అభిమానులకు మంచి వినోదాన్ని పంచిపెట్టింది.

# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్‌గా మారిపోయింది. IPLతో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్‌తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లీ స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.





## అమాంతం బరువు తగ్గిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.





## బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్




భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్‌కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్‌లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్ తర్వాత, భారీ క్రేజ్‌తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్‌లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్‌తోపాటు, ఐపీఎల్‌లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్‌తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్‌లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్‌లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్‌ను ప్రతీ ఏడాది డిసెంబర్- జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్ ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్‌కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్‌లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్‌లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్‌లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరపున ఆడతాడు మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్‌ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్‌కు దక్షిణాసియా మార్కెట్‌లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్‌లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

## సోనీ బేకర్ పరమ చెత్త రికార్డ్ నమోదు

క్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో ఇంగ్లాండ్ యువ పేసర్ సోనీ బేకర్ అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టాడు. తన అరంగేట్రంలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచి సోనీ అవాంఛనీయ రికార్డును సృష్టించాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ కేవలం 131 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ అద్భుతమైన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నారు. ఐడెన్ మార్క్రామ్ చేసిన ఈ దాడితో సోనీ బేకర్ పూర్తిగా నిరాశ చెందాడు. ఫలితంగా, 22 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ 7 ఓవర్లలో 76 పరుగులు చేశాడు. దీంతో, ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రంలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సోనీ బేకర్ అవాంఛనీయ రికార్డును కలిగి ఉన్నాడు. ఈ అవాంఛనీయ రికార్డు గతంలో లియామ్ డాసన్ పేరిట ఉండేది. 2016లో పాకిస్థాన్‌పై వన్డే అరంగేట్రం చేసిన డాసన్ 8 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. దీంతో అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లీష్ బౌలర్‌గా నిలిచాడు. ఇప్పుడు, ఈ అవాంఛిత రికార్డును సోనీ బేకర్ సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సోనీ తన వన్డే కెరీర్‌ను చాలా పేలవమైన రికార్డుతో ప్రారంభించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 7 ఓవర్లలో 10.90 సగటుతో 76 పరుగులు ఇచ్చాడు.



# పున్నమి సరస్సులో పుట్టిన వెన్నెల శిల్పం .. శ్రీనిధి శెట్టి!

వెండితెరపై విరిసిన కలువల మాదిరిగా చాలామంది అందమైన కథానాయికలు కనిపిస్తూ ఉంటారు. అందానికి ఉదాహరణలే తప్ప నిర్వచనాలు ఉండవు. ఎవరి అందం వారిది .. ఎవరి ప్రత్యేకత వారిది. విశాలమైన నేత్రాలతో మనసులు కొల్లగొట్టేవారు కొందరైతే, సంపెంగ మొగ్గలాంటి నాసికతో చూపులు కట్టిపడేసేవారు మరికొందరు. చక్కని మందహాసంతో మంత్రం వేస్తూ, ఆకర్షణీయమైన చీరకట్టుతో ఆకట్టుకునేది ఇంకొందరు.

అలా మంత్రముగ్ధులను చేసే అందమైన కథానాయికల జాబితాలో శ్రీనిధి శెట్టి కూడా కనిపిస్తుంది.

నాజూకుతనానికి నమూనాగా కనిపించే శ్రీనిధి శెట్టి, మోడలింగ్ వైపు నుంచి సినిమాలలోకి వచ్చింది. తొలి సినిమా 'కేజీఎఫ్'తోనే సంచలన విజయాన్ని అందుకుంది. అంతేకాదు ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. తన హైట్ వైపు నుంచి ఆమె ఎక్కువ మార్కులు కొట్టేసింది. ఎన్నో ఆఫర్లు ఆమె గుమ్మం ముందుకు తీసుకొచ్చిన సినిమా ఇది. అయినా ఆమె అంగీకరించిన ప్రాజెక్టులు చాలా తక్కువ.

'కోబ్రా' సినిమాతో కోలీవుడ్ కి పరిచయమైన శ్రీనిధి శెట్టి, ఆ తరువాత ' హిట్ 3' సినిమాతో తెలుగు తెరపైకి వచ్చింది. 'హిట్ 3' సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. అంతే కాదు ఇక్కడ ఆమె అభిమానుల సంఖ్య పెరిగేలా చేయగలిగింది. ఆ తరువాత ఆమె తెలుగులోనే సిద్ధూ జొన్నలగడ్డ జోడీగా, 'తెలుసు కదా' అనే సినిమా చేసింది. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు రానుంది.

ఈ నేపథ్యంలోనే ఆమె వెంకటేశ్ సరసన సందడి చేయనున్నట్టుగా కొన్ని రోజులుగా ఒక వార్త షికారు చేస్తోంది. వెంకటేశ్ - త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఒక ప్రాజెక్టు పట్టాలెక్కింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగు మొదలు కానుంది. ఇందులో ఇద్దరు కథానాయికలు ఉంటారట. ఒక కథానాయికగా శ్రీనిధి శెట్టిని తీసుకున్నారని వినికిడి. ఈ జోడీ చాలా బాగుంటుందని అంటున్నారు. అదే నిజమైతే, ఇక్కడ శ్రీనిధి జోరు కొనసాగడం ఖాయమేనని అనుకోవాలి.



## ఈ-కామర్స్ సంస్థలకు సోనాక్షి సిన్హా వార్నింగ్



తన ఫొటోలను అనుమతి లేకుండా వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకుంటున్న కొన్ని ఈ-కామర్స్ సంస్థలపై బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన చిత్రాలను వెంటనే తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. తాను తరచుగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటానని, ఆ సమయంలో కొన్ని ప్రముఖ వెబ్‌సైట్లలో తన ఫొటోలను చూసి షాక్ అయినట్లు సోనాక్షి తెలిపారు. తన అనుమతి కానీ, కనీసం సమాచారం కానీ లేకుండా తన వ్యక్తిగత ఫొటోలను వాణిజ్య ప్రకటనల కోసం వాడుకోవడం నైతికంగా సరైంది కాదని ఆమె అన్నారు. "ఏదైనా డ్రెస్ లేదా ఆభరణం నచ్చితే, ఆ బ్రాండ్ వివరాలతో సోషల్ మీడియాలో పోస్ట్ పెడతాను. అంతమాత్రాన నా ఫొటోలను మీ వెబ్‌సైట్‌లో పెట్టుకుని వ్యాపారం చేసుకుంటానంటే అస్సలు ఊరుకోను. వెంటనే నా ఫొటోలు తొలగించండి, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని తన పోస్టులో సోనాక్షి సిన్హా హెచ్చరించారు. సెలబ్రిటీల ఫొటోలను వారి అనుమతి లేకుండా వ్యాపారానికి వాడుకోవడం సరికాదంటూ సోనాక్షి తీసుకున్న ఈ స్టాండ్‌కు పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, సోనాక్షి సిన్హా ఇటీవల 'నికితా రాయ్' అనే సైకలాజికల్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను పలకరించారు. ఆమె సోదరుడు ఖుష్ ఎస్ సిన్హా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్ కీలక పాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో కూడా సోనాక్షి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## బెల్లంకొండ 'కిష్కింధపురి' ట్రైలర్ వచ్చేసింది..

యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. వినూత్నమైన టైటిల్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం ఇప్పుడు విడుదలకు సిద్ధమైంది. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, భయానకమైన విజువల్స్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ట్రైలర్ చివర్లో అనుపమ పరమేశ్వరన్ భయపెట్టే లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. బెల్లంకొండ తన పవర్‌ఫుల్ నటనతో మరోసారి మెప్పించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రానికి కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం



వహిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'కిష్కింధపురి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. చిత్రంలోని తీవ్రమైన హారర్ సన్నివేశాల కారణంగా సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికేట్ జారీ చేసింది. సినిమా రన్‌టైమ్ 2 గంటల 5 నిమిషాలుగా ఖరారు చేశారు. ఒక హారర్ థ్రిల్లర్‌కు ఇది సరైన నిడివి అని, కథను ఎక్కడా సాగదీయకుండా ఉత్కంఠగా చెప్పేందుకు ఇది దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం సినిమాలోని హారర్ మూడ్‌ను మరింత పెంచుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'కిష్కింధపురి' థియేటర్లలో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందో చూడాలి.




## ఈ సినిమాతో ప్రేక్షకులకు పాత రోజులు గుర్తుకు వస్తాయి

### : లిటిల్ హార్ట్స్ కథానాయకి శివానీ నాగారం

ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే అంశాలున్న సినిమా లిటిల్ హార్ట్స్ అని ఆ సినిమా కథానాయిక శివానీ నాగారం పేర్కొన్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న శివానీ ఇటీవల 'లిటిల్‌హార్ట్స్' సినిమాలో నటించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ పతాకంపై సాయి మార్తాండ్ దర్శకత్వంలో ఆదిత్య హాసన్ నిర్మాతగా ఈ సినిమా రూపొందగా, బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. లిటిల్ హార్ట్స్ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా శివానీ నిన్న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. తాను మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో చిన్నప్పటి స్నేహితుడైన సంగీత దర్శకుడు సింజిత్ ఈ సినిమా కథ గురించి చెప్పినపుడు, ఆ తర్వాత దర్శకుడు సాయిమార్తాండ్ ఈ కథ వినిపించినపుడు తనకు కళాశాల రోజులు గుర్తుకువచ్చాయన్నారు. ఇందులోని ప్రతి పాత్రనీ చాలా బాగా డిజైన్ చేశారన్నారు. హాస్యం ప్రధానంగా, సరదా ప్రేమకథతో ఈ సినిమా సాగుతుందన్నారు. తాను కాత్యాయని అనే అమ్మాయిగా కనిపిస్తానని, ఆ పాత్రలో ప్రేక్షకులు తమని తాము చూసుకుంటారని చెప్పారు. తన జీవితానికి దగ్గరైన పాత్ర కావడంతో చాలా సహజంగా నటించానని శివానీ పేర్కొన్నారు.

## రాజమౌళిపై కెన్యా మంత్రి ప్రశంసల వర్షం

భారత్‌కు తిరుగుపయనమైన రాజమౌళి చిత్ర బృందం ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం »%SSMB% 29'. ఈ సినిమాకు సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్‌ను కెన్యా విదేశాంగ శాఖ మంత్రి ముసాలియా ముదావడి స్వయంగా వెల్లడించారు. ఆఫ్రికాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ పూర్తయిందని, చిత్ర బృందం భారత్‌కు తిరుగుపయనమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజమౌళి, ఆయన కుమారుడు కార్తికేయతో పాటు ఇతర ప్రతినిధులతో తాను సమావేశమైన ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. కెన్యాలో సినిమా షూటింగ్ జరుపుకోవడంపై మంత్రి ముదావడి హర్షం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని గొప్ప ఫిలిం మేకర్లలో ఒకరైన రాజమౌళికి గత రెండు వారాలుగా కెన్యా వేదికగా నిలిచింది. తన అద్భుతమైన కథనాలతో, విజువల్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన దార్శనికుడు ఆయన" అని ముదావడి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ప్రశంసించారు. ఆసియాలోనే అతిపెద్ద చిత్ర నిర్మాణ సంస్థ తమ దేశంలో షూటింగ్ జరుపుకోవడం



గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. సినిమాకు సంబంధించిన ఆసక్తికర వివరాలను కూడా మంత్రి పంచుకున్నారు. తూర్పు ఆఫ్రికాలోని పలు దేశాల్లో లొకేషన్ల కోసం వెతికిన తర్వాత, రాజమౌళి బృందం కెన్యాను ప్రధాన షూటింగ్ ప్రదేశంగా ఎంచుకుందని ఆయన తెలిపారు. సినిమాలోని ఆఫ్రికా సన్నివేశాల్లో దాదాపు 95 శాతం చిత్రీకరణ తమ దేశంలోనే జరిగిందని స్పష్టం చేశారు. మసాయ్ మారా, నైవాషా, సంబురు, అంబోసెలీ వంటి సుందరమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు వివరించారు.

ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో విడుదల కానుందని మంత్రి ముదావడి వెల్లడించారు. ఇది సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందని, తమ దేశ సౌందర్యాన్ని, ఆతిథ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశమని ఆయన అన్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం భారత్‌కు బయలుదేరినట్లు తెలుపుతూ, ఈ సినిమా ద్వారా కెన్యా కథ ప్రపంచానికి తెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ భారీ బడ్జెట్ చిత్రంలో మహేశ్ బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613